తెలుగు దినపత్రిక

ప్రభాత

jayabheridaily.com

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 01
సంచిక : 185

పేజీలు : 6
వెల : 4

మల్కాజిగిరి

సోమవారం, 05-02-2024



జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889

JB TV జయభేరి


## జయభేరి అక్షర తూటా




అయ్యో అయ్యో అయ్యయ్యో....
బీఆర్ఎస్ పార్టీ నుంచి వలసలు జోరు ఎక్కువైపోతుంది..

తాటికొండ రాజయ్య కెసిఆర్ కు బాయ్ బాయ్ చెప్పేశాడు...

ఇక అదే తొవ్వలో చాలామంది ఉన్నట్టు సమాచారం...

పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ
బి ఆర్ ఎస్ పార్టీలో నాయకులే లేరన్నట్టు అనిపిస్తుంది రా దేవుడా అంటూ....
కేసీఆర్ ను నమ్ముకున్న కార్యకర్తలు బేజార్ అవుతున్నరు...

ఎహే... అదేమీ లేదు ఎవరున్న, ఎవరు లేకపోయినా, గానాడు తెలంగాణ తెచ్చిన పార్టీ మనదే,
మనం కొత్త లీడర్లను తయారు చేసుకుందాం అంటున్నడు కేటీఆర్ సార్..

గది గిప్పుడు జరిగేన!?

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889





## ఆ దేశంలో రజినీకాంత్ మూవీ నిషేధం!

లాల్ సలాం సినిమాపై ఓ దేశంలో నిషేధం పడింది. రజినీకాంత్ ఈ చిత్రంలో కీలకపాత్ర పోషించారు. ఆయన కూతురు ఐశ్వర్య ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. కోలీవుడ్ సూపర్ స్టార్ తలైవా రజినీకాంత్ కీలకపాత్ర పోషించిన లాల్ సలాం సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 9వ తేదీ ఈ చిత్రం రిలీజ్ కానుంది. రజినీ కూతురు ఐశ్వర్య దర్శకత్వం వహించిన ఈ మూవీలో విష్ణు విశాల్, విక్రాంత్ ప్రధాన పాత్రలు పోషించారు. మోయిద్దీన్ భాయ్ అనే పాత్రను ఈ చిత్రంలో చేశారు రజినీ. క్రికెట్ యాక్షన్ డ్రామాగా లాల్ సలాం మూవీ ఉండనుంది. లాల్ సలాం సినిమాలో మతకలహాల అంశం కూడా ఉండనున్నట్టు సమాచారం. దీంతో ఈ చిత్రంపై అరబ్ దేశమైన 'కువైట్' నిషేధం విధించినట్టు

మిగతా 2 లో



## 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వచ్చాయి?

2024 లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. గత ఎన్నికల్లో ఏ రాష్ట్రంలో ఏ పార్టీ గెలిచింది? బీజేపీకి ఎన్ని సీట్లు వచ్చాయి? కాంగ్రెస్ ఎన్ని స్థానాల్లో గెలిచింది? వంటి వివరాలను ఇక్కడ తెలుసుకోండి. 2024 లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్నాయి. మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ఎన్‌డీఏ కృషి చేస్తోంది. అదే సమయంలో.. మోదీని గద్దెదించాలన్న లక్ష్యంతో విపక్ష పార్టీలు 'ఇండియా' కూటమిగా ఏకమయ్యాయి. ఈ నేపథ్యంలో.. 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ

మిగతా 2 లో



# రెండు గ్యారంటీలకు గ్రీన్ సిగ్నల్

**రాష్ట్ర గీతంగా 'జయజయహే తెలంగాణ'**
**- కేబినెట్ కీలక నిర్ణయాలివే!**

**మరో రెండు గ్యారంటీల అమలుకు తెలంగాణ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంటో పాటు రాష్ట్ర అధికార గీతంగా 'జయజయహే తెలంగాణ' ను గుర్తించింది.**

# పార్టీ కార్యక్రమాలకు ప్రజాధనం దుర్వినియోగం

- ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రియాంకా గాంధీని ఆహ్వానిస్తే నల్లబుగ్గలతో నిరసనలు
- 22 కుటుంబాలకు కాంగ్రెస్ టికెట్లు ఎలా ఇచ్చారు
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



జయభేరి, హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజాధానాన్ని వృధా చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ప్రభుత్వ కార్యక్రమాలకు కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకా గాంధీని ఆహ్వానిస్తే నల్లబుగ్గలు ఎగరేసి నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు. ఏ హోదాలో అధికారిక కార్యక్రమాలకు ప్రియాంకా గాంధీని పిలుస్తారని ప్రశ్నించారు. జార్ఖాండ్ ఎమ్మెల్యేల క్యాంపు కోసం కాంగ్రెస్ పార్టీ ఖర్చు చేస్తుందా లేదా ప్రభుత్వ నిధులు ఖర్చు చేస్తున్నారా అన్నది చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే రేవంత్ రెడ్డి సోనియా గాంధీ కాళ్లు మొక్కరే తప్పా జై తెలంగాణ అని అనలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనలో సామాజిక ధృక్కోణం కొరవడిందని, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి గానూ తక్షణమే కులగణన చేపట్టే ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. తెల్లారిలేస్తే కేసీఆర్ కుటుంబంపై ఏడ్చే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో 22 కుటుంబాలకు చెందిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. శనివారం నాడు హైదరాబాద్ లోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడారు. భారత జాగృతిపై, తనపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం సరికాదని సూచించారు. పార్టీ సభకు ప్రభుత్వ నిధులు

మిగతా 2 లో




## పేటీఎం వాడకండి వ్యాపారులకు సీఏఐటీ సూచన!

కాన్ఫిడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్.. వ్యాపారులకు కీలక సూచన చేసింది. పేటీఎం నుంచి స్విచ్ అవ్వండని చెప్పింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్‌బీఐ ఆంక్షలు విధించిన నేపథ్యంలో.. ట్రేడర్లకు కీలక సూచనలు ఇచ్చింది సీఏఐటీ (కాన్ఫిడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్). పేటీఎం నుంచి ఇతర పేమెంట్ యాప్స్‌కి స్విఛ్ అయిపోండని చెప్పింది! ఆర్‌బీఐ ఆంక్షలతో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ సర్వీసు.. ఫిబ్రవరి 29న ఆగిపోనుంది. ఈ నేపథ్యంలో.. తాజాగా ఓ ప్రకటన చేసింది సీఏఐటీ. "పేటీఎం పేమెంట్స బ్యాంక్‌పై ఆర్‌బీఐ ఆంక్షలు విధించింది. ఫలితంగా.. భద్రతపై అనుమానాలు మొదలయ్యాయి. యాప్‌లో ఆర్థిక సేవలను వినియోగించుకోవడంపై ఆందోళనలు నెలకొన్నాయి. ఫైనాన్షియల్ అసెస్ట్స్‌ని భద్రపరుచుకోవడం కోసం, ట్రాన్సాక్షన్స్‌లో ఇబ్బందులు ఎదురవ్వకుండా ఉండాలంటే.. వ్యాపారులు ఇతర పేమెంట్ యాప్స్‌కి మారుపోవాలని సూచిస్తున్నాము. లేదా డైరక్ట్ యూపీఐ ట్రాన్సాక్షన్స్ చేయాలని చెబుతున్నాము. బ్యాంక్‌లకు తమ తమ పేమెంట్ యాప్స్ ఉంటాయి," అని సీఏఐటీ నేషనల్ ప్రెసిడెంట్ బీసీ భార్తియా, సెక్రటరీ జెనరల్ ప్రవీణ్ ఖండేల్వాల్‌లు ఓ ప్రకటన విడుదల చేశారు.

"ప్రస్తుత పరిస్థితులను పరిగణలోకి తీసుకుని.. ట్రేడర్ల ఆర్థిక భద్రతను దృష్టిలో పెట్టుకునే.. ఈ సూచనలు జారీ చేస్తున్నాము. తాజా అప్డేట్స్‌ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచిస్తున్నాము. ఆ నిధుల భద్రత చాలా ముఖ్యమైన విషయం," అని సీఏఐటీ అధికారులు.. తమ స్టేట్‌మెంట్‌లో పేర్కొన్నారు. సంబంధిత వర్గాల ప్రకారం.. సరైన ఐడెంటిఫికేషన్ లేని వందలాది అకౌంట్స్.. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌లో ఉన్నట్టు ఆర్‌బీఐకి తెలిసింది. వీటికి సరైన కేవైసీ లేదు. అయినప్పటికీ.. పేటీఎం వేదికగా రూ. కోట్లల్లో లావాదేవీలు జరిగాయి. ఈ నేపథ్యంలో మనీలాండరింగ్ జరిగిందా? అన్న అనుమానాలు మొదలయ్యాయి. అంతేకాకుండా.. 1000 యూజర్స్‌కి సంబంధించిన అకౌంట్స్ అన్నింటికీ.. ఒక్కటంటే ఒక్కటే పాన్ (పర్మనెంట్ అకౌంట్ నెంబర్) ఉన్నట్టు సమాచారం. ఈ విషయంపై పేటీఎం ఇచ్చిన నివేదిక కూడా తప్పుగానే ఉందని.. ఆర్‌బీఐ వెరిఫికేషన్ ప్రాసెస్‌లో తేలింట. ఆర్‌బీఐ ఒక్కటే కాదు.. ఎక్స్‌టర్నల్ ఆడిటర్స్ కూడా ఇదే విషయాన్ని చెప్పినట్టు తెలుస్తోంది.


# తెలంగాణలో ఐఏఎస్ బదిలీలు..

## TSPSC కార్యదర్శిగా నవీన్ నికోలస్

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణలో ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ఉతర్వులు జారీ చేసింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శిగా నవీన్‌నికోలస్‌ను నియమించారు.

తెలంగాణలో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. తొమ్మిది మంది ఐఏఎస్ అధికారులను, ఓ ఐఎఫ్ఎస్ అధికారిని బదిలీ చేస్తూ ఆదివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రస్తుతం పబ్లిక్ సర్వీసు కమిషన్ కార్యదర్శిగా ఉన్న అనితా రామచంద్రన్‌ను బదిలీ చేశారు. ఆమె ఆ స్థానంలో ఎస్సీ గురుకుల విద్యాలయాల కార్యదర్శి నవీన్ నికోలస్‌ను నియమించారు. నవీన్ నికోలస్ గిరిజన సంక్షేమశాఖ అదనపు సంచాలకుడిగా పని చేసినప్పుడు గురుకుల నియామక బోర్డు కన్వీనర్‌గా బాధ్యతలు కూడా నిర్వహించారు. ఆ సమయంలో గురుకుల విద్యాలయాల్లో ఉద్యోగాలను భర్తీ ప్రక్రియ పర్యవేక్షించిన అనుభవం ఉంది. ఐఏఎస్‌గా పదోన్నతులు పొంది వెయిటింగ్‌లో ఉన్న సీతాలక్ష్మి, ఫణీంద్రరెడ్డిలకు పోస్టింగులు ఇచ్చారు. ఐఎఫ్ఎస్ అధికారి వీఎస్ఎన్వీ ప్రసాద్ పౌరసరఫరాల డైరెక్టర్‌గా నియమించారు. టీఎస్పీఎస్సీ కార్యదర్శి అనితారామచంద్రన్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. వీరితోపాటు పలు వురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం




మిగతా 2 లో

# కండక్టర్ ను కాలితో తన్నిన యువతి అరెస్ట్

- క్షణికావేశంలో జీవితాలు నాశనం చేసుకోవద్దన్న సజ్జనార్



జయభేరి, హైదరాబాద్ :

ఇటీవల మద్యం మత్తులో ఓ యువతి టీఎస్ఆర్టీ కండక్టర్లపై దాడికి పాల్పడింది. ఈ ఘటనపై టీఎస్ఆర్టీసీ

మిగతా 2 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

# రెండు గ్యారంటీలకు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో మరో రెండు గ్యారంటీల అమలుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ.500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు వాహనాల నెంబర్ ప్లేట్లపై టీఎస్ బదులుగా టీజీ అని మార్పు చేసేందుకు ఆమోదం తెలిపింది. రాష్ట్ర గేయంగా 'జయజయహే తెలంగాణ'ను గుర్తించింది. దీంతో పాటు ఈ నెల 8 నుంచి బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. తెలంగాణ తల్లి విగ్రహ రూపం, రాష్ట్ర చిహ్నంలో సైతం మార్పులు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కుల గణనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ఆమోదం తెలిపింది. గ్రూప్ 1లో 160 పోస్టులు కలిపి మళ్లీ నోటిఫికేషన్‌కు ఇవ్వాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు. కేబినెట్ నిర్ణయాలను మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాకు వివరించారు. రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగాల భర్తీకి నేటి నుంచే ప్రక్రియ మొదలైందన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలో ప్రజాస్వామ్యం కనిపించలేదన్నారు. కొడంగల్ ప్రాంత అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయాలని కేబినెట్ లో నిర్ణయించారు. తెలంగాణ హైకోర్టు నూతన భవనాలకు 100 ఎకరాలు కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో 65 ఐటీఐ కాలేజీలను అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలుగా అప్ డేట్ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. దీంతో సత్ప్రవర్తన కలిగిన ఖైదీలకు క్షమాభిక్ష ఇచ్చి విడుదల చేయాలని నిర్ణయించింది. TS ను TGగా మార్పు చేయడంపై మంత్రి పొంగులేటి వివరణ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు టీజీ అనే గుర్తించిందని, కానీ గత ప్రభుత్వం టీఎస్ గా మార్చిందన్నారు. తెలంగాణ అంటే TG గానే ఉండాలని కేబినెట్ నిర్ణయించిందన్నారు. వాహనాల రిజిస్ట్రేషన్ తో సహా ఏదైనా TG గానే ఉంటుందన్నారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రచయిత అందెశ్రీ రచించారు. ఈ గీతాన్ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర గేయంగా గుర్తించింది.

## ప్రజాధనం దుర్వినియోగం

ఎందుకు వాడుతున్నారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హెలికాప్టర్ లో వెళ్లి పార్టీ సభలో పాల్గొనడం ఏంటని అడిగారు. సభకు పెట్టిన ఖర్చు ఎంత ? వసతులు వాడుకున్నందుకు ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ డబ్బు చెల్లించిందా అని చెప్పాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఇప్పటికైనా తప్పులు తెలుసుకొని ఇంద్రవెల్లి అమరవీరుల కుటుంబ సభ్యులకు క్షమాపణలు చెప్పడం మంచి పరిణామమని, తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబ సభ్యులకు కూడా సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం చెప్పట్టినా అమరవీరులకు క్షమాపణలు చెప్పి మొదలు పెట్టాలని స్పష్టం చేశారు. రూ. 500కు గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పిన హామీని అమలు చేయడానికి ప్రభుత్వపరంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ జాతీయ నాయకురాలు ప్రియాంకా గాంధీని ఆహ్వానిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని తెలిపారు. ఏ హోదాలో ప్రియాంకా గాంధీని పిలుస్తారని ప్రశ్నించారు. "ఆమె కనీసం దేశంలో ఏ ఒక్క గ్రామం నుంచి అయినా సర్పంచ్ గా గెలిచిందా ? ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీగా గెలిచారా ? రాష్ట్రంలో ఏ ప్రోటోకాల్ లో అయినా ఉందా ఆమె ? మీ పార్టీకి చెందిన ముఖ్యనాయకురాలైతే ఇంటికి పిలుచుకొని మీ మనువడికి ఆశీర్వాదం ఇప్పించుకోండి. తెలంగాణకు వచ్చిన ఆడబిడ్డ కాబట్టి చీరసారె పెట్టి సాదరంగా సాగనంపండి. కానీ ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రియాంకా గాంధీని పిలుస్తామంటే తప్పకుండా నల్లబుగ్గలు ఎగరేసి నిరసన తెలియజేస్తాం" అని హెచ్చరించారు. ప్రజలను మభ్యపెట్టడం చాలా తప్పని, తెలంగాణ ప్రజాధనాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తే, ప్రియాంకా గాంధీని ఆహ్వానిస్తే తప్పకుండా తాము నిరసనలు తెలియజేస్తామని పునరుద్ఘాటించారు.

తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచి మంత్రులైన వారు జార్ఖండ్ ఎమ్మెల్యేలకు ఎస్కార్ట్ లను పెట్టి రిసార్టులో క్యాంపులు నిర్వహించడం ప్రజాధనాన్ని వృధా చేయడం కాదా అని నిలదీశారు. బీఆర్ఎస్ వాళ్లలాగా అడ్వర్టైజ్ మెంట్లు వేయమని ఎన్నికల ప్రచారం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని, ఇప్పుడు అందుకు భిన్నంగా ప్రకటనలు ఇస్తున్నారని, ప్రకటనలకు ప్రభుత్వం చేస్తున్న ఖర్చు ఎంతో చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వారానికి రెండు సార్లు ఢిల్లీకి పోతారని విమర్శించారు. ప్రత్యేక విమానాల్లో ఢిల్లీకి వెళ్తున్న రీత్యా దాని ఖర్చు ఎంతో ప్రజలకు చెప్పాలని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని తాము పడగొట్టాల్సిన అవసరం లేదని, ఆ పార్టీ నాయకులే పడగొడుతారని స్పష్టం చేశారు. అద్దంకి దయాకర్ కు సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం వెనక్కితీసుకునేలా ఒత్తిడి చేసిన నల్గొండ నాయకులు ఎవరన్నది అందరికీ తెలుసునని, కాబట్టి అదే నల్గొండ, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులే పడగొడుతారని అన్నారు. ఇవాళ ఒక ముఖ్యమంత్రి ఉండడం... రేపొక ముఖ్యమంత్రి ఉండడం కాంగ్రెస్ పార్టీకి అలవాటేనని విమర్శించారు. ప్రజలు తమను ప్రతిపక్షంలో ఉండమన్నారని, తాము ప్రతిపక్షంలో ఉంటామని తేల్చిచెప్పారు. శిశుపాలుడి వంద పాపాలు పండినట్లుగా వందరోజులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసే తప్పులు పండుతాయని, అప్పుడు ప్రజాక్షేత్రంలో తప్పకుండా నిలదీస్తామని తెలిపారు. కానీ గత 60 రోజులుగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఎలా ఉన్నాయో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ప్రతిపక్ష పార్టీగా తమపై ఉందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలకు యూటర్న్ ముఖ్యమంత్రిగా పిలుస్తున్నట్లు తెలుస్తోందని, ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. ప్రజాదర్బార్ పెట్టి రోజూ ప్రజలను కలుస్తానని రేవంత్ రెడ్డి అన్నారని, కానీ కేవలం ఒక్క రోజు మాత్రమే ప్రజలను కలిశారని ఎండగట్టారు. ప్రజాదర్బార్ ను నిర్వీర్యం చేయడానికి ఒక రోజు మంత్రిని కూర్చోబెట్టారని, ఆ తర్వాత అధికారులను కూర్చోబెట్టారని, అనంతరకాలంలో హైదరాబాద్ కు రావడం ఎందుకని జిల్లాల్లోనే ప్రజాపాలన పెడుతామన్నారని వివరించారు. ప్రజల వద్దకే పాలన వెళ్లాలని బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త జిల్లాలను, మండలాలను, గ్రామాలను ఏర్పాటు చేసిందని, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చామని, ఇలా పరిపాలన వికేంద్రీకరణ కోసం తాము చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కేంద్రీకృతం జరగాలని కోరుకుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఉన్న అపారమైన రాజకీయ అనుభవంతో ఆయన తీసుకున్న నిర్ణయాలను విమర్శించిన కాంగ్రెస్ పార్టీ ఇవాళ ఆయన బాటలోకి రావడం చాలా సంతోషమన్నారు. ప్రజల వద్దకే పాలన పోవాలి కానీ పాలకుల వద్దకు ప్రజలు రాకూడదన్న నిరూపించిన కేసీఆర్ తొవ్వ సరైనదని తెలియజేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. అలాగే, తాను ప్రయాణిస్తున్నప్పుడు ట్రాఫిక్ ఆపవద్దని రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలికారని, కానీ సీఎం కాన్వయ్ వెళ్తుంటే ట్రాఫిక్ ఎక్కడికక్కడ ఆపుదుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి సోదరులు ఏమేం పనులు చేస్తున్నారో ప్రజలందరికీ తెలుసునని, సమయం సందర్భం వచ్చినప్పుడు తప్పకుండా బయటపెడుతామని స్పష్టం చేశారు. తెల్లారిలేస్తే కేసీఆర్ కుటుంబంపై ఏడ్చే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో 22 కుటుంబాలకు చెందిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇచ్చారని స్పష్టం చేశారు. గడ్డం వినోద్ – బెల్లంపల్లి గడ్డం వివేక్ సోదరులు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోదరులు, తండ్రికొడుకులైన మైనంపల్లి హనుమంత రావు – రోహిత్ రావు, భార్య భర్తలైన ఉత్తమ్ కుమార్ రెడ్డి – పద్మావతి రెడ్డి, మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు కుమారుడు జువ్వాడి నరసింగా రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుడు కూచాడి శ్రీహరి రావు, మాజీ స్పీకర్ శ్రీపాద రావు కుమారుడు దుద్దిళ్ల శ్రీపాద రావు, మాజీ ఎంపీ సింగపురం రాజేశ్వర రావు మనువడు వొడితెల ప్రణవ్, మాజీ మంత్రి సీ రాజనరసింహా కుమారుడు దామోదర రాజనర్సింహా, మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి కుమారుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి, పీ జనార్ధన్ రెడ్డి కుమార్తె పీ విజయా రెడ్డి, కాంగ్రెస్ జాతీయ నాయకుడు పవన్ ఖేరా భార్య కోట నీలిమా, మాజీ ఎమ్మెల్యే నర్సి రెడ్డి మనువరాలు చిట్టెం పర్ణికా రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి కుమారుడు కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి, మాజీ మంత్రి కే జానా రెడ్డి కుమారుడు కే జయవీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీ భర్త కొండా సురేఖ, మాజీ ఎంపీలు మల్లు అనంతరాములు, మల్లు రవిల సోదరుడు మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్టా రెడ్డి పట్లోళ్ల సంజీవ రెడ్డి వంటి అనేక రాజకీయ కుటుంబాలకు చెందిన వారికి కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇచ్చిందని వివరించారు. ఇన్ని రాజకీయ కుటుంబాలకు టికెట్లు ఇచ్చిన రేవంత్ రెడ్డికి తమపై మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. అమరవీరులకు ఒక్కసారి కూడా నివాళులర్పించలేదని, అమరజ్యోతికి ఒక్కసారి కూడా వెళ్లలేదని, అటువంటి వ్యక్తి కేసీఆర్ పై ఆరోపణలు చేస్తున్నారంటే... సీఎం నీతి ఏంది ? నైజం ఏంది ? వైఖరి ఏంది ? లక్ష్యం ఏంది? అన్నది తెలంగాణ ప్రజలు ఆలోచించాలని కోరారు. తెలంగాణ ప్రజల గౌరవాన్ని సీఎం రేవంత్ రెడ్డి తాకట్టుపెడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

# క్యాబినెట్ భేటీతో.. బీఆర్ ఎస్ లో పెరిగిన దడ..!?

**తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పరిపాలనలో ఆరు గ్యారెంటీయుల పథకాలను అమలు చేయాలని క్యాబినెట్ మీటింగ్ సమావేశం అయింది. ఈ సమావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు లోక్సభ ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి అదిలాబాద్ జిల్లా పర్యటనలో సీఎం చేసిన ఘాటు వ్యాఖ్యలపై సమీక్ష ఇలాంటి ఎన్నో విషయాలపై 'జయభేరి' సమగ్ర రాజకీయ కోణంలో కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ పూర్తి విశ్లేషణ**




✍ జయభేరి, హైదరాబాద్ :

సీఎం రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో పర్యటించి లక్షల కోట్ల నిధులను విడుదల చేసి మహిళా సాధికారతకు నడుంబిగించారు. ఆర్థిక మంత్రి నా పక్కనే ఉన్నాడు ఆయనే మీకు డబ్బులు ఇచ్చేది అంటూ చురకలు అంటిస్తూ సీఎం రేవంత్ రెడ్డి తనదైన మార్కును చూపించుకున్నారు. ఇక ఇదే విషయాలపై ఆరు గ్యారెంటీ ఇలా పథకాల అమలుపై ఆ సభలు మాట్లాడుతూ త్వరలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు 500 రూపాయలకు సిలిండర్ అన్న పథకాన్ని త్వరలోనే అమలు చేస్తాం అన్న నేపథ్యంలో ఈ విషయాలపై తెలంగాణ క్యాబినెట్ సమావేశానికి పూనుకుంది. ఇక ఈ సమావేశంలో దాదాపు నాలుగు ఐదు గంటల పాటు సాగిన క్యాబినెట్ సమావేశంలో ఎన్నో విషయాలు మాట్లాడుకున్నారు. అదిలాబాద్ పర్యటనలు ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలకు కార్యరూపం దాల్చడానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అలాగే 500 రూపాయల గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేసేందుకు రంగం సిద్ధమైందని తెలిపారు. అలాగే శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించిన విజయోత్సవంతో పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ హవా కొనసాగించాలనే దృఢనిశ్చయంతో దాదాపు పని పూర్తయిందనే సంకేతాలు గట్టిగా వినబడుతున్నాయి... నల్లగొండ ఖమ్మం వరంగల్ పెద్దపల్లి ఇలాంటి స్థానాల్లో కచ్చితంగా అధికారాన్ని దక్కించుకొని టార్గెట్ 17 రీచ్ అవ్వాలని తహతహలాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పథక రచనలకు శ్రీకారం చుట్టింది. క్యాబినెట్ సమావేశంలో త్వరలో ఈనెల 10వ తేదీన బడ్జెట్ సమావేశం పెట్టే యోచనలో ఉంది. ఈ బడ్జెట్ లో ఇప్పటికే తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ చిన్న తరహా కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహం ఐటి రంగానికి చేయూత ఇలా సంక్షేమ పథకాల అమలు కోసం ఎంతెంత బడ్జెట్ను కేటాయించాలని నిర్ణయాన్ని ఈనెల తొమ్మిదవ తారీఖున మరొకసారి కూర్చొని రాష్ట్ర క్యాబినెట్ బడ్జెట్కు ఆమోదముద్ర తెలపనంది.

ఇక ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంపై ఎలాంటి చురుకులు వేయాలో తెలియక తికమగపడుతూ సంక్షేమ పథకాలు పార్లమెంటు ఎన్నికల్లో గెలిస్తేనే ఇస్తారని ఆరు గ్యారెంటీ పథకాల్లో ఒక్క దానైనా అమలుపరిచారా అంటూ లేనిపోని మాటలతో సమయాన్ని వృధా చేసుకుంటుంది.. ఇప్పటికే బీఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భారత ప్రధాని నరేంద్ర మోడీతో మీలాఖత్ అయ్యి తెలంగాణలో మాకు వచ్చిన ఎంపీ సీట్లను బిజెపిలో కలుపుతామని ఆరోపణలు రాజకీయ కోణంలో వస్తున్న నేపథ్యంలో మరింతగా బీఆర్ఎస్ పార్టీకి స్థానాలు దక్కకపోవడం అనుమానంగా ఉంది. ఇంకో రకంగా బిజెపి పార్టీ ఈసారి కచ్చితంగా నరేంద్ర మోడీని మరొకసారి అధికారంలోకి తీసుకురావడానికి ప్రముఖుల పర్యటనతో తెలంగాణ దద్దరిల్లనుంది.. తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మీటింగ్లో పలు అంశాలపై సుదీర్ఘ చర్చ సాగిన నేపథ్యంలో త్వరలోనే మరో రెండు పథకాలు ప్రజలకు అందుబాటులో రానున్నాయి. ఇప్పటికే ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు పెట్టుకున్న అప్లికేషన్లను పరిశీలిస్తూ డేటా ఎంట్రీ చేస్తున్న తరుణంలో ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ వాలంటీర్లు వాటిని స్క్రూటీ చేస్తూ ఎవరు ఏ పథకానికి అర్హులు నిర్ణయించే పనిలో నిమగ్నమై ఉన్నారు.

ఇప్పటికే ఆర్టీసీ బస్సులు మహిళలకు ఉచిత ప్రయాణంతో పాటు, రైతులకు రైతుబంధు, 500 రూపాయలకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్ అలాగే 200 యూనిట్ల వరకు పేదవాళ్ళకి ఉచిత కరెంటు ఇచ్చే పథకాలను ప్రవేశ పెట్టడానికి అన్ని రకాల సిద్ధం అవుతోంది. అంటే మొత్తానికి ఈ రెండు పథకాలు ప్రవేశ పెడితే నాలుగు పథకాలు అమలుపరిచిన అవుతుందనే కోణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి లోక్సభ ఎన్నికలకు ముందే బడ్జెట్ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే పనిలో క్యాబినెట్ మీటింగ్ సమగ్ర ఆలోచనలకు వచ్చింది. ఇలా విజయోత్సవంతో ప్రజలకు ఇచ్చిన పథకాలను అమలుపరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా పార్లమెంటు స్థానాలను దక్కించుకునే అవకాశం లేకపోలేదు..

ఇక ప్రతిపక్షంలో రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ బిజెపితో జత కడుతుందా అన్న అనుమానాలను తెర లేపుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధానమంత్రితో భేటీ కావడం చర్చాంశనీమవుతుంది... ఇదే గనక నిజమైతే కవితను కేంద్ర మంత్రిగా ప్రకటించే అవకాశం లేకపోలేదు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన కూతురిని బిజెపికి అనుకూలంగా మలుస్తూ కేంద్ర మంత్రిగా చూడాలనే కలలు కంటున్నాడు. తన కొడుకు కేటీఆర్ ను ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చూడాలనుకునే కలలు నిజమవుతాయో లేదో అది కాలము ప్రజలే నిర్ణయించాలి. ప్రస్తుత రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ చురుగ్గా రాజకీయ పదక రచన చేసుకుంటూ పోతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీకి ఇప్పటికే వలసలు కాంగ్రెస్లోకి ఎక్కువవుతున్నాయి... తాజాగా మాజీ మంత్రి తాటికొండ రాజయ్య టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో కలుస్తున్నట్లు ప్రకటించేశాడు... పార్లమెంటు ఎన్నికలు దగ్గర పడేసరికి టిఆర్ఎస్ కి ఉన్న తొమ్మిది పార్లమెంటు స్థానాలు కాపాడుకుంటారు లేదంటే పూర్తిగా ఎంపీ స్థానాలు పరాజయాన్ని పొందుతారో ప్రజలే నిర్ణయించాలి. మొత్తానికి తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశమై దాదాపు పలు కీలక అంశాలపై చర్చించి త్వరలోనే మరో రెండు ఆరు గ్యారెంటీ పథకాల్లోని రెండు పథకాలను ప్రజలకు కార్యరూపం దాలుస్తోంది... పార్లమెంటు ఎలక్షన్ల కంటే ముందే బడ్జెట్ను ప్రవేశ పెడుతూ ఆ బడ్జెట్లో విభిన్న రంగాల్లో ఉన్న అంశాలను వాటికి తగిన బడ్జెట్ను కేటాయిస్తూ పదేండ్ల విధ్వంసాన్ని అభివృద్ధి గా మార్చడానికి కృషి చేస్తున్నమంటూ కాంగ్రెస్ ప్రభుత్వం సంకేతాలు ఇస్తున్నప్పటికీ ప్రతిపక్షంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీకి అదేమీ పట్టట్లేదు.. అంటే కేంద్రంలో బిజెపితో దోస్తీ కుదురుతుంది అన్నట్టే కదా అని పలు అనుమానాలకు తావిస్తోంది... పార్లమెంటు ఎన్నికలకు ముందే బడ్జెట్ సమావేశాలు ఆలోపే ఆరు గ్యారెంటీ పథకాల్లోని 4 గ్యారెంటీ లకు కార్యరూపం దాలుస్తూ ప్రజలకు అందించే దిశగా కాంగ్రెస్ విజయోత్సవంతో అడుగులు వేస్తున్న నేపథ్యంలో కచ్చితంగా పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించక మానదు అన్నట్టుగా కనిపిస్తోంది.



...✍ కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, కవి, సీనియర్ రాజకీయ విశ్లేషకులు
9848 962 799

## మూవీ నిషేధం!

తెలుస్తోంది. ముస్లింలకు వ్యతిరేకంగా కొంచెం కంటెంట్ ఉన్నా.. ఆ సినిమాలను కువైట్ బ్యాన్ చేస్తుంటుంది. ఇప్పుడు లాల్ సలాం విషయంలోనూ అదే చేసింది. మరిన్ని అరబ్ దేశాలు కూడా ఈ చిత్రంపై ఇలాంటి నిర్ణయం తీసుకుంటాయని టాక్ వినిపిస్తోంది. హృతిక్ రోషన్ హీరోగా నటించిన ఫైటర్ మూవీని కూడా అరబ్ దేశాలు బ్యాన్ చేశాయి. అక్కడ ఈ చిత్రం రిలీజ్ కాలేదు. అలాగే, మలయాళ స్టార్ మమ్మూట్టి ప్రధాన పాత్ర పోషించిన 'కాదల్ ది కోర్' కూడా రెండు అరబ్ దేశాల్లో విడుదల కాలేదు. ఇప్పుడు లాల్ సలాం విషయంలోనూ అలాగే జరుగుతోంది. లాల్ సలాం సినిమా ఫిబ్రవరి 9వ తేదీన తమిళంతో పాటు తెలుగు, హిందీలోనూ థియేటర్లలో రిలీజ్ కానుంది. దర్శకత్వానికి సుమారు ఏడేళ్ల బ్రేక్ తీసుకున్న ఐశ్వర్య.. ఈ మూవీని తెరకెక్కించారు. ఈ చిత్రంలో విష్ణు విశాల్, విక్రాంత్ ప్రధాన పాత్రలు పోషించారు. ముస్లిం మతపెద్ద మొయిద్దీన్ భాయ్ క్యారెక్టర్ చేశారు రజినీకాంత్. దిగ్గజ క్రికెటర్ కపిల్ దేవ్ కూడా ఈ చిత్రంలో క్యామియో రోల్‌లో కనిపించనున్నారు. లాల్ సలాం చిత్రంలో ధన్యబాలకృష్ణన్, జీవిత రాజశేఖర్, విఘ్నేశ్, లివింగ్‌స్టన్, సెంథిల్, అనంతిక సనిల్‌కుమార్, కేఎస్ రవికుమార్, తంబి రామయ్య కీరోల్స్ చేశారు. ఆస్కార్ అవార్డు విన్నర్ ఏఆర్ రహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. జనవరిలోనే లాల్ సలాం చిత్రం రిలీజ్ కావాల్సింది. అయితే, అప్పటికి సిద్ధం కాకపోవడంతో ఫిబ్రవరి 9కి మేకర్స్ వాయిదా వేశారు. అయితే, ఇప్పటికీ ప్రమోషన్లను అంతగా చేయడం లేదు టీమ్. తన తండ్రి రజినీకాంత్ 'సంఘీ' (మతతత్వవాది) కాదంటూ ఐశ్వర్య చేసిన వ్యాఖ్యలు ఇటీవల దుమారం రేపాయి. ఆధ్యాత్మిక చింతన ఉన్నంత మాత్రాన ఆయనను సంఘీ అనకూడదని చెప్పారు. "ఓ నిర్దిష్టమైన రాజకీయ పార్టీకి మద్దతు ఇచ్చే వారిని ఆ పదం (సంఘీ)తో పిలుస్తారని నాకు తెలిసింది. రజినీకాంత్ సంఘీ కాదు. సంఘీ అయితే లాల్ సలాంలో నటించేందుకు ఆయన అంగీకరించేవారు కాదు" అని లాల్ సలాం ఆడియో లాంచ్ కార్యక్రమంలో ఐశ్వర్య అన్నారు. అయితే సంఘీ పదంలో తప్పేముందని కొందరు ఐశ్వర్య వ్యాఖ్యలపై తప్పుబట్టారు. దీంతో రజినీకాంత్ వివరణ ఇచ్చారు. సంఘీ అనేది తప్పు పదం అని ఐశ్వర్య చెప్పలేదని అన్నారు.

## ఏ పార్టీకి ఎన్ని సీట్లు..

ఎన్ని సీట్లు సాధించింది, ఏ రాష్ట్రంలో ఏ పార్టీకి బలం ఎక్కువగా ఉంది? వంటి వివరాలను ఇక్కడ తెలుసుకుందాము.. మొత్తం 542 లోక్‌సభ సీట్లకు ఎన్నికలు జరగ్గా.. బీజేపీకి 303 సీట్లు దక్కాయి. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏకు 353 సీట్లు వచ్చాయి. కాంగ్రెస్ కేవలం 52 సీట్లతో సరిపెట్టుకుంది. మరి ఈసారి ఎవరు గెలుస్తారు? బీజేపీ హ్యాట్రిక్ కొడుతుందా? దేశంలో మోదీ మేనియా ఇంకా కొనసాగుతున్న వేళ.. విపక్ష ఇండియా కూటమి ప్రభావం చూపిస్తుందని అనుకుంటున్నారా?

## ఐఏఎస్ బదిలీలు..

ఉత్తర్వులు జారీ చేసింది. మత్స్యశాఖ డైరెక్టర్‌గా ఉన్న లచ్చిరాం భూక్యాను బాధ్యతల నుంచి రిలీవ్ చేసి కేంద్ర సర్వీసులకు తిప్పి పంపించారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా ఉన్న బి.గోపికి ఫిషరీస్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ జిల్లా చీఫ్ రేషనింగ్ అధికారి బి.బాలమాయాదేవి బీసీ సంక్షేమ శాఖ కమిషనర్‌గా నియమించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఎం.హనుమంతరావును రాష్ట్ర సమాచార, ప్రజా సంబంధాల శాఖ కమిషనర్, ఎక్స్ అఫీషియో సెక్రటరీగా బదిలీ చేశారు. సమాచార, ప్రజా సంబంధాల శాఖ కమిషనర్, ఎక్స్ అఫీషియో సెక్రటరీ కె. అశోక్‌రెడ్డిని ఉద్యానవనశాఖ డైరెక్టర్ బదిలీ చేశారు. క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ ఎ.నిర్మలకాంతి వెస్లీని స్త్రీ, శిశు, వయోజనుల సంక్షేమ శాఖకు బదిలీ చేశారు. కే ఉమెన్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ పోస్టును సైతంఆమె కేటాయించారు. హైదరాబాద్ జూ పార్క్ డైరెక్టర్‌గా ఉన్న వీఎస్ఎన్‌వి.ప్రసాద్‌కు పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ నియమించింది. వెయిటింగ్‌లో ఇద్దరిలో సీతాలక్ష్మిని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీల కార్యదర్శిగా నియమించారు. జి.ఫణీంద్రరెడ్డికి హైదరాబాద్ జిల్లా రేషనింగ్ అధికారిగా బదిలీ చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇప్పటికే ఛైర్మన్‌తో పాటు కొత్తసభ్యుల నియామకం కూడా కొలిక్కి వచ్చింది. కార్యదర్శి నియామకం కూడా పూర్తి కావడంతో ఇక నోటిఫికేషన్లపై దృష్టి సారించాల్సి ఉంది. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల హడావుడి మొదలైంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఎన్నికల సన్నద్ధతలో నిమగ్నమై ఉంటారు. ఈ నేపథ్యంలో కొత్త నోటిపికేషన్లు జారీ చేయడం, ఉద్యోగా భర్తీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు చేపట్టే అవకాశాలు ఉండకపోవచ్చు. నోటిఫికేషన్లను వెలువరించడానికి మాత్రం అటంకాలు ఉండకపోవచ్చు. ఉద్యోగాల భర్తీ, గతంలో విడుదలై పేపర్ లీక్ వివాదాలతో రద్దైన పరీక్షలతో పాటు కొత్త నోటిపికేషన్ల కోసం యువత ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో టిఎస్పిఎస్సీ నుంచి ఎలాంటి నిర్ణయాలు ఉంటాయోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## యువతి అరెస్ట్

యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కండక్టర్లపై దాడికి పాల్పడిన యువతిని ఎల్బీ నగర్ పోలీసులు ఇవాళ అరెస్టు చేశారు. హైదరాబాద్ లోని హయత్‌నగర్ డిపోనకు చెందిన ఇద్దరు కండక్టర్లపై ఓ యువతి ఇటీవల దుర్భాషలాడుతూ దాడికి పాల్పడింది. ఈ వ్యవహారంలో టీఎస్ఆర్టీసీ సీరియస్ అయ్యింది. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. కండక్టర్లపై దాడి కేసులో నిందితురాలైన అంబర్ పేటకు చెందిన సయ్యద్ సమీనాను ఎల్బీనగర్ పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. ఈ కేసులో నిందితురాలికి రంగారెడ్డి జిల్లా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ కేసు విచారణను త్వరితగతిన చేపట్టి.. నిందితురాలిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులకు టీఎస్ఆర్టీసీ సజ్జనార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. టీఎస్ఆర్టీసీ సిబ్బంది విధులకు ఆటకం కలిగించినా, దాడులకు పాల్పడిన యాజమాన్యం ఏమాత్రం సహించదని సజ్జనార్ అన్నారు. బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలుంటాయని హెచ్చరించారు. పోలీస్ శాఖ సహకారంతో నేరస్థులపై హిస్టరీ షీట్స్ తెరిచేలా సంస్థ చర్యలు తీసుకుంటుందన్నారు. 45 వేల మంది టీఎస్ఆర్టీసీ సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడంతో పాటు మనోవేదనకు గురిచేసే ఇలాంటి ఘటనలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. క్షణికావేశంలో సహనం కోల్పోయి దాడులు చేసి జీవితాలను నాశనం చేసుకోవద్దని సజ్జనార్ సూచించారు. నిబద్ధత, క్రమ శిక్షణతో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తోన్న తమ సిబ్బందిపై కొందరు దాడులకు దిగడాన్ని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) యాజమాన్యం తీవ్రంగా ఖండించింది. ప్రతి రోజూ సగటున 55 లక్షల మంది ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తోన్న సిబ్బందిపై దుర్భాషలాడుతూ దాడులు చేయడం ఏమాత్రం సమంజసం కాదని పేర్కొంది. టీఎస్ఆర్టీసీ సిబ్బంది విధులకు ఆటకం కలిగించే, దాడులకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం చర్యలుంటాయని, పోలీస్ శాఖ సహకారంతో నేరస్థులపై హిస్టర్ షీట్స్ తెరిచేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

◆ **మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు**

**జయభేరి, ఉప్పల్ :**
కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆదివారం మల్లాపూర్ VNR గార్డెన్ హాల్ 1 లో ఏర్పాటు చేసిన ఉప్పల్ నియోజకవర్గ విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ లు వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అని బండారి లక్ష్మారెడ్డిని





భారీ మెజార్టీతో గెలిపించిన ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన BRS పార్టీ అండగా వుంటుంది అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎంబిసి ఛైర్మెన్ తాడురి శ్రీనివాస్, మాజీ కార్పొరేషన్ ఛైర్మెన్ రావుల శ్రీధర్ రెడ్డి ,BRS రాష్ట్ర నాయకులు సోమశేఖర్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి ,భద్రారెడ్డి కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, ప్రధాన కార్యదర్శులు, ఉద్యమకారులు, మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూస్తా

◆ **విస్తృతంగా పర్యటిస్తున్న బిజేపి నాయకురాలు బానోతు విజయలక్ష్మి**

**జయభేరి, ఇల్లందు :**
మహబూబాబాద్ పార్లమెంట్ నర్సంపేట ప్రాంతాంలో పర్యటిస్తూ బిజేపి నాయకురాలు బానోత్ విజయలక్ష్మి ఈసారి తెలంగాణలో బిజెపి అత్యధిక ఎంపీ సీట్లు గెలుస్తుందని అన్నారు. అదేవిధంగా కేంద్రంలో కూడా అత్యధిక మెజారిటీతో అధికారంలోకి రాబోతుందని రోజురోజుకి బిజెపికి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని. కేంద్రంలో ప్రధాని మోడీ సుదీర్ఘంగా సమర్థవంతంగా పాలన చేస్తున్నారని తాను వారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తానని చెప్పారు.పేదలు బడుగు బలహీన వర్గాల కోసం ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నారని ఒక పైసా అవినీతి లేకుండా కేంద్ర ప్రభుత్వ పథకాలు పేదలకు చేరుతున్నాయని అన్నారు.



# నేడు పట్టణంలో 144 సెక్షన్

◆ **అతిక్రమిస్తే చర్యలు తప్పవు.. సీఐ టి.కరుణాకర్**

**జయభేరి, ఇల్లెందు :**
ఇల్లందు మున్సిపాలిటిలో నేడు జరగనున్న అవిశ్వాస బలపరీక్ష నేపథ్యంలో సోమవారం పట్టణంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఇల్లెందు సీఐ టి.కరుణాకర్ తెలిపారు. పట్టణం లో 144సెక్షన్ అమలులో ఉన్నందున ఎటువంటి ర్యాలీలు, ధర్నాలు నిర్వహించకుడదని, ప్రజలు గుంపులు గుంపులుగా సంచరించవద్దని సూచించారు. రాజకీయ పార్టీల నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవద్దని కోరారు. ఇల్లెందు పోలీసులకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటి లో అవిశ్వాసం సందర్బంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం డి ఎస్ పి రమణమూర్తి ఆధ్వర్యంలో ముగ్గురు సిఐ లు తొమ్మిదిమంది ఎస్ ఐ లు, 150 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# తెలంగాణ నీళ్లు ఏపీకి దారాదత్తం

◆ **అప్పుడు వైఎస్ కు, ఇప్పుడు జగన్ కు సహకరించింది కేసీఆరే**

**జయభేరి, హైదరాబాద్ :**
కేసీఆర్, హరీశ్ రావే నీటి పారుదల ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సీఎం జగన్, కేసీఆర్ ఇంటికి వచ్చి చర్చించి రాయలసీమ లిఫ్ట్ ద్వారా నీటి తరలించుకుపోయారని మండిపడ్డారు. తెలంగాణకు రావాల్సిన నీటిని కేసీఆర్ ఏపీకి దారాదత్తం చేశారన్నారు. ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంపకాలపై వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. నీటి పంపకాలపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. ఈ విమర్శలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఆదివారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. కృష్ణా, గోదావరి మీద ఉన్న ప్రాజెక్టులు కేంద్రానికి స్వాధీనం చేయాలని విభజన చట్టంలోనే ఉందన్నారు.
కేసీఆర్, హరీశ్ రావు నీటి పారుదల ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగిస్తుందని బీఆర్ఎస్ అబద్ధాలు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. వైఎస్ఆర్ హయాంలోనే పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించుకుపోయారన్నారు. దీనికి అప్పుడు కేసీఆర్, హరీశ్ రావు సహకరించారని విమర్శించారు. ఆ తర్వాత సీఎం జగన్, కేసీఆర్ ఇంటికి వచ్చి కృష్ణా నీటి పంపకాలపై 6 గంటలు చర్చించారని గుర్తుచేశారు. ఆ తర్వాత రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రోజుకు 8 టీఎంసీల నీటిని తరలించుకోవడానికి కేసీఆర్ అనుమతి ఇచ్చారన్నారు. ఈ జీవో 2020లో ఆమోదం పొందిందన్నారు. ఈ పంపకాలపై అప్పట్లో కాంగ్రెస్ పార్టీ కొట్లాడిందన్నారు.



బీఆర్ఎస్ ప్రభుత్వ పాపాలు కప్పిపుచ్చి కేటీఆర్, హరీశ్ రావు కాంగ్రెస్‌పై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయంగా లబ్ధి కోసం కుట్ర చేస్తున్నారన్నారు. అబద్ధాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏపీకి లొంగిపోయిందని ఆరోపించారు. గత ప్రభుత్వమే కృష్ణా, గోదావరి ప్రాజెక్టులను కేంద్రానికి అప్పచెప్పిందన్నారు. పునర్విభజన చట్టం ప్రకారం గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వానికి సరెండర్ చేయడానికి నిర్ణయం తీసుకుందన్నారు. పునర్విభజన చట్టంలోని ప్రతి అక్షరం తనను అడిగే రాశారని అప్పట్లో కేసీఆర్ అన్నారన్నారు. విభజన సమయంలో కేసీఆర్ ఎంపీగా ఉన్నారన్నారు. ఈ ప్రాజెక్టులను కేంద్రానికి అప్పచెప్పేందుకు కేసీఆరే పునాది వేశారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు.
ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంపకాలపై రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో 2015 జూన్ 18,19 తేదీల్లో కేంద్రం సమావేశం నిర్వహించిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణ 299 తెలంగాణ వాడుకోవాలని ఒప్పందం చేశారన్నారు. అప్పుడు తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని హరీశ్ రావు సంతకం పెట్టారన్నారు. మరి నీటి పంపకాల్లో 50 శాతం వాటా కావాలని అప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. హక్కుల ప్రకారం 68 శాతం అంటే 500 టీఎంసీలు పైగా తెలంగాణకు రావాలన్నారు. తెలంగాణ నీటిని ఏపీకి దారాదత్తం చేసింది కేసీఆరే అని రేవంత్ తీవ్రంగా మండిపడ్డారు. కృష్ణ పరివాహకం తెలంగాణ ప్రాంతంలోనే ఎక్కువ ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కానీ పరివాహక ప్రాంతం ఆధారంగా నీటి పంపకాలు జరగలేదని ఆరోపించారు. 500 టీఎంసీల నీటి హక్కులను కేసీఆర్ ఏపీకి దారదత్తం చేశారని విమర్శించారు. 2023 జనవరి 27న కేఆర్ఎంబీ మీటింగ్ జరిగిందన్నారు. ఈ సమావేశంలో కృష్ణా, గోదావరి ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగిస్తామని గత ప్రభుత్వం ఒప్పుకుందన్నారు. 2023 మార్చిలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో బోర్డుల నిర్వహణకు బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులను కూడా కేటాయించిందన్నారు.



# ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలి

◆ **ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్**

**జయభేరి, భద్రాచలం :**
జాతీయ స్థాయి రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా వాహనచోదకులకు ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో సోమవారం భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైవర్లు రోడ్డు మీద తమ వాహనాలను వ్యతిరేక దిశలో నడిపి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. వాహనాన్ని నడిపే డ్రైవర్లు కంటి చూపుపై అశ్రద్ధ చూపవద్దని దగ్గరచూపు, దూరపుచూపు లోపాలు ఉంటే కంటి వైద్యులను సంప్రదించి చూపించుకోవాలని కోరారు. డ్రైవర్లకు కంటిచూపు బాగా ఉంటేనే ప్రయాణికులను వారి గమ్యాలకు సురక్షితంగా చేర్చి, మీరు కూడా మీ కుటుంబాన్ని కలుసుకొని సంతోషంగా ఉంటారని తెలిపారు. డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని వారు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే శిక్ష తప్పదని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం 20 నుంచి 30 సంవత్సరాల లోపు వారే అధిక శాతం మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడిపితే చట్టరీత్యా శిక్షలు తప్పవని హెచ్చరించారు. నిరంతరం జాతీయ రహదారిపై పోలీసుల నిఘా ఉంటుందని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యం,అతివేగం తగదని, వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరాలన్నారు. బైక్‌లపై వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ అదే విధంగా కారు నడిపే సమయంలో సీట్ బెల్ట్ తప్పక ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ లు వెంకన్న, శ్రీనివాస్, ట్రాఫిక్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

# పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

◆ **-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు హరీష్**




**జయభేరి, ఇల్లందు :**
స్థానిక ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు హరీష్ పాల్గొని మాట్లాడుతూ.. 2020 వరకు డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు అందరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ఇంకా రెండు రోజులు సమయం మాత్రమే మిగిలి ఉందని డిగ్రీ మెమో ఆధార్ కార్డు ఓటర్ ఐడి జిరాక్స్ కుదిరితే ఆన్లైన్ ద్వారా లేకుంటే మాన్యువల్ గా కూడా స్థానిక జూనియర్ కాలేజ్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ తో సిగ్నేచర్ చేయించి స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ లో ఇవ్వాలని కోరారు చాలామంది తెలియక ఆన్లైన్ చేయించి వాళ్ళ ఇంటి వద్ద ఉంచుకుంటున్నారని మి ప్రాంతాల్లో అక్కడ ఉన్నటువంటి అంగన్వాడీ టీచర్స్ కు మీరు ఆన్లైన్ చేసిన ఫామ్ తో పాటు డిగ్రీ మెమో ఆధార్ ఓటర్ ఐడి జిరాక్స్ సెట్ ఇచ్చినట్లయితే నేరుగా వారు ఎమ్మార్వో ఆఫీస్ లో అందిస్తారని పట్టభద్రుల ఓటు ఎంతో విలువైంది దాని అందరూ కచ్చితంగా నమోదు చేయించుకొని ఓటింగ్లో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సాయి, నాయకులు వినయ్, జి సాయి తదితరులు పాల్గొన్నారు.




శిల్పకళా వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన పద్మ అవార్డు గ్రహీతలకు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి. పద్మ విభూషణ్ అవార్డు గ్రహీతలు వెంకయ్య నాయుడు, సినీ నటుడు చిరంజీవితో పాటు పద్మశ్రీ అవార్డు గ్రహితలు వేలు ఆనందాచారి, దాసరి కొండప్ప, శ్రీమతి ఉమా మహేశ్వరి, గడ్డం సమ్మయ్య, కేతావత్ సోమ్ లాల్, కూరెళ్ల విఠలాచార్య లను సన్మానించిన సీఎం, మంత్రులు.

**జయభేరి, హైదరాబాద్**

# గ్రామీణ వైద్యులను ప్రభుత్వ కమ్యూనిటీ పారామెడికల్ సిబ్బందిగా గుర్తించాలి

**జయభేరి, ఇల్లందు, కొత్తగూడెం :**
కొత్తగూడెంలోని ఎస్సార్ గార్డెన్లో స్పర్శ తెలంగాణ గ్రామీణ వైద్యుల అవగాహన సంక్షేమ సంఘం జిల్లా 5వ మహాసభలు నిర్వహించారు. తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొనగంటి ఉపేందర్ రావు అధ్యక్షత జరిగిన ఈ మహాసభలో ముఖ్య అతిథిలుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము చౌదరి,సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షాబిర్ పాషా,ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, భారత నాస్తిక సమాజం జాతీయ అధ్యక్షులు జీడి సారయ్య సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ సమన్వయకర్త చార్వాక హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పల్లెల్లో గ్రామీణ వైద్యుల సేవలు అందిస్తున్నారని వారిని ప్రభుత్వం అన్ని




రకాలుగా ఆదుకోవాలని ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో సైతం గ్రామీణ వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. గతంలో వైఎస్.రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హయాంలో గ్రామీణ వైద్యులను కమ్యూనిటీ పారామెడికల్ సిబ్బంది గా గుర్తించి శిక్షణ ఇస్తామన్నారని, తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం శిక్షణను గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ వైద్యులచే ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ప్రైవేటు మెడికల్ ప్రాక్టీషనర్లు చనిపోతే వారికి ప్రభుత్వం పది లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా మహాసభలో తీర్మానించారు. ఈ సందర్భంగా స్పర్శ తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది.సంఘ సభ్యులందరికీ ఐడెంటిటీ కార్డులు సైతం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కొమరం రామారావు, జిల్లా కార్యదర్శి కే.సతీష్‌నాయుడు, జిల్లా గౌరవ సలహాదారులు మెంతెన సంజీవరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎనగంటి గణేష్‌బాబు తదితరులు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుండి వచ్చిన గ్రామీణ వైద్యులు సంఖ్యలో పాల్గొన్నారు.








# విద్యార్థులను అభినందించిన డిఎస్పీ రమణమూర్తి

**జయభేరి, ఇల్లందు :**
అభ్యుదయ యూత్ క్లబ్ అనుబంధ సంస్థ ఏకల్ అభియాన్ ఆధ్వర్యంలో జనవరి 2024 లో మహారాష్ట్ర నాగపూర్ లో జాతీయస్థాయి జూనియర్ అండర్ 16 కబడ్డీ పోటీలలో పాల్గొన్న ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల 8వ తరగతిలో విద్యా అభ్యసించుచున్న జాటోతు జగన్, జడ్పీహెచ్ఎస్ గోవింద్రాల బంజర పాఠశాల 8వ తరగతి విద్యార్థి మాలోత్ మోహన్ లను జాతీయస్థాయి కబడ్డీ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇల్లందు డిఎస్పి రమణమూర్తి, సిఐ కరుణాకర్ లు అభినందించినారు. ఈ కార్యక్రమంలో ఏకల్ అభియాన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గాయత్రి పరివార్ డాక్టర్ సతీష్ ఖండేల్వాల్, ఉపాధ్యక్షులు అప్పలరాజు, ప్రధానోపాధ్యాయులు నామానాయక్, సంభాగ్ అభియాన్ ప్రముఖ్ వెంకన్న, ఆంచల్ అభియాన్ ప్రముఖ్ శివశంకర్, కార్యాలయ ప్రముఖ్ రాజు విద్యార్థుల తండ్రులు రాందాస్, రవి తదితరులు పాల్గొన్నారు.



jayabheridaily.com

ప్రభాత జయభేరి

# కేటీఆర్ నోరు అదుపు పెట్టుకొని మాట్లాడండి

- జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి

**జయభేరి, కామారెడ్డి ఫిబ్రవరి 4 :**

ఉద్యమంలో పనిచేసిన, ఉద్యమ నాయకులను, కార్యకర్తలను మోసం చేసి అధికారంలోకి వచ్చి, మోసపూరిత హామీలను ఇచ్చి నెరవేర్చని మీరు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి మీకు లేదని ఆదివారం జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలోకి రావడానికి, దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాలు, నిరుద్యోగులకు జీవనభృతి, రైతులకు ఉచితంగా రసాయన ఎరువులు, వంటి మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, మీరిచ్చిన హామీలనే నెరవేర్చక ప్రజలను మోసం చేశారని, మోసపూరిత హామీలపై



వివరణ ఇవ్వవలసిన బాధ్యత మీపై ఉందని, వాటిపై సమాధానం చెప్పకుండా, నిన్న, మొన్న అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతూ, బావ బామ్మర్దులు అధికారం పోగానే మతిపోయి మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరిస్తున్నామని అన్నారు. దమ్ముంటే నువ్వు ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేవో చెప్పి, ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించే పద్ధతులు నేర్చుకో, సీఎం రేవంత్ రెడ్డి, ఏ ఎమ్మెల్యే అపాయింట్మెంట్ అడిగిన ఇస్తానని హుందాగా చెప్పారు. మీ నాన్న కెసిఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు, బాబా బామ్మర్దులు, బావ చెల్లి తప్ప ఏ మంత్రికి కూడా అపాయింట్మెంట్ ఇవ్వని రోజులు గుర్తుకొస్తలేవా? మీరు ఇలాగే మాట్లాడితే, గతంలో గడీలకు తాళాలు వేసినట్లు, ఇప్పుడు కూడా మీ దొరల గడీలకు తాళాలు వేసి తెలంగాణ పొలిమేరులను దాటించే సమయం వస్తుంది తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.



## పుష్పాంజలి ఘటించి నివాళులు

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ BRS పార్టీ సీనియర్ నాయకులు బండి సతీష్ గౌడ్, బండి రాములు గౌడ్ మాతృమూర్తి "కీII శేII బండి జంగమ్మ" పార్థివ దేహానికి మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ నిమిత్తమై మహిళకు ఓ నెగిటివ్ రక్తం సకాలంలో అందజేత

- రక్తదాతను అభినందించిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..

**జయభేరి, కామారెడ్డి ఫిబ్రవరి 4 :**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై లక్ష్మి (42) మహిళకు అత్యవసరంగా ఓ నెగెటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో రెడ్డిపేట్ గ్రామానికి చెందిన ప్రశాంత్ గౌడ్ మానవతా దృక్పథంతో స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలిచాడని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్



జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎంతో మంది రక్తదాతలు ప్రతిరోజు ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందజేయడం జరుగుతుందని,రక్తదానం చేసిన ప్రతి రక్తదాత ప్రాణదాతనే అని అన్నారు. యువకులు రక్తదానం పట్ల అవగాహనను పెంచుకొని ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు.

రక్తదాత ప్రశాంత్ గౌడ్ కు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నల తరపున అభినందనలు తెలియజేశారు.



## 12న మహాధర్నా

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 4:**

రేవంత్ రెడ్డి విమర్శలకు కౌంటర్ ఇచ్చారు MLC కవిత. సీఎం రేవంత్రెడ్డి నోట ఇప్పటివరకు ఒక్కసారి కూడా జై తెలంగాణ అన్న మాట రాలేదన్నారు. రెండు గ్యారంటీల అమలు కార్యక్రమానికి ప్రియాంక గాంధీని ఏ హోదాలో పిలుస్తున్నారో చెప్పాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమానికి ఆమెను పిలిస్తే కచ్చితంగా నిరసన తెలుపుతామన్నారు. తెలంగాణ ప్రజలు యూటర్న్ సీఎం అని రేవంత్ రెడ్డిని పిలుస్తున్నారన్నారు కవిత. 60 రోజుల్లో కేవలం ఒక్క రోజే సీఎం రేవంత్ ప్రజలను కలిశారన్నారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలను ఆ నాడు విమర్శించి.. ఇప్పుడు సీఎం అదే బాటలో నడుస్తున్నారన్నారు కవిత. ప్రతీరోజు కేసీఆర్ కుటుంబాన్ని సీఎం టార్గెట్ చేస్తున్నారని.. కాంగ్రెస్ పార్టీ కూడా 22 కుటుంబాలకు టికెట్లు ఇచ్చిందని గుర్తు చేశారు కవిత. కాంగ్రెస్ పార్టీలో 22 కుటుంబాలకు టికెట్లు ఇచ్చారని.. మరి కాంగ్రెస్ ది కుటుంబ పాలన కాదా అని కవిత నిలదీశారు. వారానికి రెండు సార్లు సీఎం ఢిల్లీ వెళ్తున్నారని.. చార్టెర్డ్ విమానాలు, ప్రైవేట్ ఫ్లైట్కు అయ్యే ఖర్చు ఎంతో చెప్పాలన్నారు కవిత. ఇంద్రవెల్లి సభ కోసం ప్రభుత్వ నిధులు ఎలా ఉపయోగించారని కవిత ప్రశ్నించారు.తెలంగాణ అసెంబ్లీలో పూలే విగ్రహ ఏర్పాటు చేయాలని ఈనెల 12న భారత జాగృతి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా చేయనున్నట్లు కవిత తెలిపారు.

## ఆమ్రపాలి రెడ్డికి మరో రెండు పోస్టింగ్స్



**జయభేరి, హైదరాబాద్ :**

విశాఖపట్నంలో పుట్టి పెరిగిన యువ ఐఎఎస్ అధికారిణి కాటా ఆమ్రపాలి రెడ్డికి మరో రెండు కీలక పోస్టులు అప్పగించిన రేవంత్ రెడ్డి సర్కార్.. ఇప్పటికే హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ జాయింట్ కమిషనర్ గా, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆమ్రపాలికి ఔటర్ రింగురోడ్డు ప్రాజెక్టు డైరెక్టర్‌గా, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు. ఆమ్రపాలి ఈ నాలుగు పోస్టులు నిర్వహించడానికి వీలుగా అన్ని కార్యాలయాలు ఒకే చోటికి తరలిస్తున్నారు.

# వైస్ చైర్మన్ గడ్డం ఇందు ప్రియాని

### మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్పీ ఐ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు

**కామారెడ్డి, ఫిబ్రవరి 4 :**

కామారెడ్డి ఆర్పీ ఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి ఆరిఫ్ బాబా అంగడి బాబా శ్రీవారి వెంచర్ లో ఉన్న ప్లాట్ లను సందర్శించారు ఈ కార్యక్రమంలో గడ్డం సురేందర్ రెడ్డి గడ్డం మున్సిపల్ పల్ వైస్ చైర్మన్ గడ్డం ఇందు ప్రియా చంద్ర శేఖర్ రెడ్డి, గడ్డం సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నరు.



## విదేశాలకు వెళ్ళడానికై తెచ్చుకున్న పాస్పోర్ట్ మిస్సింగ్

- పాస్పోర్ట్ దొరికినవారు దయచేసి ఇవ్వండి- భాదితుడు



**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్ఎన్ఎస్ కాలనీ లో నివాసం ఉంటున్న కృష్ణ కుమార్ యాదవ్ తండ్రి చంద్రదీప్ యాదవ్ ఆర్ఎన్ఎస్ కాలనీ లో ఉంటున్నటువంటి ఇంటిని ఖాళీ చేసి వేరొక కాలనీలోని అద్దె ఇంటికి వెళ్ళే క్రమంలో తమ యొక్క పాస్పోర్ట్ ఎక్కడో పడిపోయిందని విదేశాలకు వెళ్ళడానికై తెచ్చుకున్న పాస్పోర్ట్ పోవడంతో కుటుంబ సభ్యలతో పాటుగా బందు మిత్రలు కూడా ఆందోళన చెందున్నారని దయచేసి ఎవరికైన దొరికితే 9949999689 నెంబర్ కి ఫోన్ చేసి తెలియజేయగలరని విన్నవించుకోవడం జరిగింది.

## ట్రేడింగ్ మోసం.. ఐదుగురు అరెస్టు

**జయభేరి, హైదరాబాద్:**

ట్రేడింగ్ పేరుతో 3.16 కోట్లు మోసం చేసిన కేసులో మరో ఐదు మంది అరెస్ట్అయ్యారు. హైదరాబాద్ కి చెందిన ఓ మహిళ నుండి అధిక లాభాలు ఆశ చూపి విడతల వారిగా 3.16 కోట్లు నిందితులు మోసం చేసారు. బాధితురాలి పిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసారు. ఆ డబ్బు ట్రాన్స్ఫర్ అయిన అకౌంట్లకు చెందిన వారిని అరెస్ట్ చేశారు. తాజాగా మరో 5 మంది నిందితులను అరెస్ట్ చేసారు సైబర్ క్రైమ్ పోలీసులు. సైమా తమాని, బ్రీజేష్ పటేల్, అరుశ్ పాండే, శంకర్ పాండే, తో పాటు మరో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

# రధయాత్ర నుంచి భారత రత్న వరకు

**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4**



లాల్కృష్ణ అద్వానీ. ఇలా కాకుండా ఎల్కే అద్వానీ అంటేనే అందరికీ తెలుసు. బీజేపీని ముందుండి నడిపించిన రథసారథుల్లో చాలా కీలకమైన వ్యక్తి ఆయన. 1951లో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జన సంఘ్ని స్థాపించారు. అప్పుడే తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు అద్వానీ. 1970లో రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు. 1989 వరకూ అదే పదవిలో కొనసాగారు. ఆ తరవాత జన సంఘ్ కాస్తా భారతీయ జన సంఘ్గా మారింది. 1972లో ఈ పార్టీకి ప్రెసిడెంట్గా ఎన్నికయ్యారు అద్వానీ. 1975లో మొరార్జీ దేశాయ్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ప్రసార మాధ్యమ శాఖ మంత్రిగా పని చేశారు. ఆ తరవాత 1980లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేశారు. అటల్ బిహారీ వాజ్పేయీతోకలిసి పార్టీని ముందుకు నడిపించారు. అయితే...1990ల తరవాతే ఆయనకు జనాల్లో మంచి పాపులారిటీ వచ్చింది. రామ జన్మభూమి ఉద్యమంతో ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించారు. అప్పుడు మొదలైన ఉద్యమమే ఇప్పుడు అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి కారణమైంది. వాజ్పేయీ క్యాబినెట్లో ఉప ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించారు. బీజేపీకి జాతీయ అధ్యక్షుడిగా మూడు సార్లు పని చేశారు. 198690లో ఆ తరవాత 1993 98 మధ్య కాలంలో ఈ బాధ్యతలు చేపట్టారు. మళ్లీ 200405 లో జాతీయ అధ్యక్షుడిగా ఏడాది పాటు సేవలు అందించారు.

దాదాపు మూడు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఆయన తొలిసారి హోం మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆ తరవాత 19992004 వరకూ వాజ్పేయీ హయాంలో ఉప ప్రధానిగా చేశారు. అద్వానీకి రథసారథి అనే పేరుంది. అందుకు కారణం...ఆయన చేపట్టిన రథయాత్ర. 1990లో సెప్టెంబర్ 25వ తేదీన గుజరాత్లోని సోమ్నాథ్లో ఈ యాత్ర ప్రారంభించారు అద్వానీ.



1992లో డిసెంబర్ 6వ తేదీన బాబ్రీ మసీదుపై దాడితో అది ముగిసింది. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. రామజన్మభూమి ఉద్యమాన్ని మలుపు తిప్పింది. ఆ మలుపు తరవాత మరెన్నో మలుపులు తిరిగి చివరకు రామ మందిర నిర్మాణ కల నెరవేరింది. రాజనీతిజ్ఞుడిగా ఎంతో పేరు గడించారు అద్వానీ. మేధాశక్తితో పాటు నమ్మిన విలువలకు కట్టుబడి ఉండడం ఆయనకు మాత్రమే సొంతమైన ప్రత్యేకత. 1927లో నవంబర్ 8వ తేదీన జన్మించారు లాల్కృష్ణ అద్వానీ. భారత్ పాకిస్థాన్ విడిపోక ముందు సింధ్ ప్రావిన్స్లో పెరిగారు. కరాచీలోని St Patrick's Schoolలో విద్యాభ్యాసం చేశారు. విద్యార్థి దశ నుంచే దేశభక్తి ఎక్కువ. ఆ సమయంలోనే భావజాలం ఆయనను ఆకర్షించింది. జాతీయవాద సిద్ధాంతంపై ఆకర్షితుడైన ఆయన 14 ఏళ్లకే RSSలో చేరారు. 1980ల నుంచి 1990 వరకూ బీజేపీని జాతీయ స్థాయిలో బలపరచాలన్న ఒకేఒక లక్ష్యంతో పని చేశారు అద్వానీ. ఆ శ్రమ వృథా కాలేదు. 1989లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. అంతకు ముందు 1984లో 86 సీట్ల మ్యాజిక్ ఫిగర్కి రెండు సీట్ల తక్కువ సాధించి అధికారాన్ని కోల్పోయింది. ఆ తరవాతే అద్వానీ మరింత పట్టుదలగా పని చేసి 1989లో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. 1992లో రామ జన్మభూమి ఉద్యమంతో బీజేపీకి జాతీయ స్థాయిలో ఆదరణ లభించింది. అప్పుడు జరిగిన ఎన్నికల్లో 121 సీట్లు సాధించింది.

ఆ తరవాత 1996లో 161 సీట్లతో అధికారంలోకి వచ్చింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అధికారంలో ఉన్న కాంగ్రెస్ తొలిసారి గద్దె దిగాల్సి వచ్చింది. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా బీజేపీ అవతరించింది. బీజేపీ అధికారంలోకి వచ్చి అటల్ బిహారీ వాజ్పేయీ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. కానీ...13 రోజులకే ఆ ప్రభుత్వం పడిపోయింది. అయితే...1996లో జరిగిన ఎన్నికల్లో అద్వానీ పోటీ చేయలేదు. అప్పటికే ఆయనపై హవాలా స్కామ్ ఆరోపణలున్నాయి. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ ఆయన పోటీ నుంచి తప్పుకున్నారు. ఎంపీ పదవికి రాజీనామా చేశారు. రాజకీయ విలువల గురించి పాఠాలు చెప్పే వ్యక్తిగానే కాకుండా వాటిని పాటించే వ్యక్తిగానూ గౌరవం సంపాదించుకున్నారు. 1998లో ఈ స్కామ్లో క్లీన్చిట్ వచ్చిన తరవాత మళ్లీ మెజార్టీతో ఎన్నికయ్యారు. "జాతీయవాదం విషయంలో ఆయన ఎప్పుడూ రాజీ పడలేదు. పరిస్థితులకు తగ్గట్టుగా రాజకీయాలు చేయడం ఆయనకు మాత్రమే చెల్లింది" అని అటల్ బిహారీ వాజ్పేయీ ఎల్కే అద్వానీపై ఓ సందర్భంలో ప్రశంసలు కురిపించారు. సెక్యులర్ ఇండియా లక్ష్యంతో రాజకీయ ప్రస్థానాన్ని మొదలు పెట్టారు అద్వానీ. రాజస్థాన్లో RSS ప్రచారక్గా విధులు మొదలు పెట్టిన ఆయన ఆ తరవాత బీజేపీని ముందుకు తీసుకెళ్లే బాధ్యతల్ని తన భుజాలపై వేసుకున్నారు. 199097 మధ్య కాలంలో దేశవ్యాప్తంగా బీజేపీ అంతగా బలపడింది అంటే అందుకు కారణం కేవలం అద్వానీయే అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. 1992లో బాబ్రీ మసీదు కూల్చివేత ఘటనకు ముందు అద్వానీ విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రసంగించారంటూ ఆరోపణలు వచ్చాయి. కూల్చివేత ఘటనకు ఆయననే బాధ్యుడిగా చేశారు. అయితే...2020లో CBI స్పెషల్ కోర్టు ఆయనను నిర్దోషిగా తేల్చింది. అది ముందస్తు ప్రణాళికతో చేసిన దాడి కాదని, అప్పటికప్పుడు జరిగిందేనని కోర్టు తీర్పునిచ్చింది. అప్పట్లో హిందుత్వానికి అద్వానీని బ్రాండ్ అంబాసిడర్గా భావించారు. హిందుత్వ విలువలను కాపాడుకోవాలన్న ఆయన విధానమే బీజేపీ రాజకీయ సిద్ధాంతమైంది. ఆయన రాజకీయ ప్రస్థానంలో రామ్ రథ యాత్రతో పాటు జనదేశ్ యాత్ర, భారత్ సురక్షా యాత్ర, స్వర్ణ జయంతి రథ్ యాత్ర, భారత్ ఉదయ్ యాత్ర..ఇలా పలు యాత్రలు చేపట్టారు. మొత్తంగా రాజకీయాల్లో ఇలా రథయాత్రల ట్రెండ్ని మొదలు పెట్టింది అద్వానీయే. రామ్రథ్ యాత్రతో అయోధ్య ఉద్యమానికి ఊపు తీసుకొచ్చారు. ఇటీవల జరిగిన రామ మందిర ప్రారంభోత్సవానికి ముందుగా ఆయనకు ఆహ్వానం అందలేదు. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఆ తరవాత ట్రస్ట్ ఆయనకు ఆహ్వానం పంపింది. కానీ...వయసు రీత్యా ఆయన హాజరుకాలేకపోయారు. కానీ...రామ మందిర నిర్మాణం కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న వాళ్లంతా ఆ రోజు ఆయన పేరునే తలుచుకున్నారు. ఆయన సేవల్ని గుర్తించి 2015లో భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఇప్పుడు అత్యున్నత పురస్కారమైన భారతరత్నను కట్టబెట్టింది.

# జయభేరి సినిమా



## పెళ్లి చేసుకోవాలా?

తనదైన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నది బాలీవుడ్ భామ శ్రద్ధా కపూర్. రూపానికి తగ్గ దుస్తుల్లో కనిపిస్తూ కుర్రకారు మతిపోగొడుతుంటుంది. సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉండే ఈ అమ్మడు ఇటీవల తన పెళ్లి గురించి చేసిన పోస్ట్‌కు భారీగా స్పందిస్తున్నది ఆమె అభిమానగణం. 'నేను పెళ్లి చేసుకోవాలా?'.. అంటూ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో చేసిన పోస్ట్‌తో సోషల్ మీడియాలో సంచలనానికి తెర తీసింది. తొలుత సంప్రదాయ దుస్తుల్లో ఉన్న ఫొటోలను వరుసగా పోస్ట్ చేసిన ఈ ముద్దుగుమ్మ 'నేను ఎలా ఉన్నాను.. పెళ్లి చేసుకోవాలా?' అని అభిమానులను అడిగింది. దీంతో ఆమె ఇన్‌స్టా అకౌంట్‌ను కామెంట్ల వరద ముంచెత్తుతున్నది. అభిమానులే కాదు సంగీత దర్శకుడు దర్శన్ రావల్ కూడా ఈ పోస్ట్ కింద కామెంట్ చేయడం విశేషం. శ్రద్ధా కపూర్ చివరగా రణ్‌బీర్ కపూర్‌తో కలిసి 'తూ జూఠీ మైన్ మక్కర్'లో జత కట్టింది. తన తదుపరి చిత్రాలు 'నాగిన్', 'చల్‌బాజ్ ఇన్ లండన్'లో కనిపించనున్నది. ఆమె నటించిన 'స్త్రీ2' కూడా ఆగస్టులో విడుదలకు సిద్ధంగా ఉన్నది.

## అందాల పొలిమేర

# తెంచేసిందిగా..!

ఇండస్ట్రీకి హీరోయిన్లు వచ్చినపుడు వాళ్ల మొదటి సినిమా ఎలా చేస్తే అదే ఇమేజ్ బలంగా పడిపోతుంది. అందులో పద్ధతిగా కనిపిస్తే.. ఆ అమ్మడు అలాంటి కారెక్టర్స్ మాత్రమే చేస్తుందేమో అనుకుంటారు. అలా కాకుండా ఫస్ట్ సినిమాలో రెచ్చిపోతే అలాంటి గ్లామర్ ఇమేజ్ వచ్చేస్తుంది. కానీ కొందరు హీరోయిన్లు మాత్రం సినిమాలో చాలా పద్ధతిగా కనిపించి.. బయట మాత్రం నెక్స్ట్ లెవల్‌లో రెచ్చిపోతుంటారు. ఇప్పుడు ఓ హీరోయిన్‌ను చూస్తుంటే ఇదే అనిపిస్తుంది. ఆమెవరో కాదు.. కామాక్షి భాస్కర్ల. ఈ పేరు విన్న వాళ్లు చాలా తక్కువ మంది మాత్రమే ఉంటారు. మా ఊరి పొలిమేర హీరోయిన్ అంటే బాగా గుర్తు పడతారు కామాక్షిని. నిజానికి ఈమె డాక్టర్.. ఆ తర్వాత యాక్టర్ అయింది. ప్రియురాలు సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అయింది కామాక్షి. అయితే ఆ సినిమా వచ్చినట్లు కూడా ఎవరికి తెలియదు. కామాక్షి భాస్కర్ల చైనాలో ఎంబీబీఎస్ చేసి అపోలో హాస్పిటల్‌లో కొంతకాలం డాక్టర్‌గా పని చేసింది. ఆ తర్వాత మోడల్ రంగంలో అడుగుపెట్టి 2018 ఏడాదికి గాను మిస్ తెలంగాణగా ఎంపికైంది. 2018 మిస్ ఇండియా పోటీల్లో పాల్గొని ఫైనల్స్ వరకు చేరుకుంది.
వృత్తి రీత్యా డాక్టర్ అయిన కామాక్షి భాస్కర్ల.. హీరోయిన్‌గా మారి వచ్చిన ప్రతీ ఛాన్సును యూజ్ చేసుకుంటుంది. ఈ క్రమంలోనే ఈమె నటించిన విరూపాక్ష, పొలిమేర 2, మంగళవారం లాంటి చిత్రాలు విజయాన్ని అందుకున్నాయి. ఇప్పటి వరకు చాలా పద్ధతిగా కనిపించిన కామాక్షి.. ఫస్ట్ టైమ్ ఓ రేంజ్‌లో రెచ్చిపోయింది. ఈమె ఫోజులు చూసి సోషల్ మీడియా షేక్ అయిపోతుంది. కామాక్షి ఇచ్చిన ఫోజులు చూసి వామ్మో ఈ భామ ఏంటి అంతగా రెచ్చిపోయింది అనుకుంటున్నారు. కామాక్షి భాస్కర్ల ఫోజులు చూసి కుర్రాళ్ళకి కంటిమీద కునుకు కూడా రావట్లేదు. తాజాగా బికినీకి తక్కువ కాని డ్రెస్‌లో రెచ్చిపోయింది కామాక్షి. ఈమె ఫోటోలు బాగా ట్రెండ్ అవుతున్నాయి. పొలిమేరలో పక్కా పల్లెటూరి అమ్మాయిగా కనిపించిన ఈ బ్యూటీ.. ఇప్పుడు ఇచ్చిన పోజులు చూసి గ్లామర్ ఛాన్సులు కూడా వస్తాయనడంలో సందేహం లేదు. చూడాలిక..!



## హలో అమ్మాయి

అభినవ్ గోమఠం కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'మస్త్ షేడ్స్ ఉన్నాయ్ రా'. తిరుపతి రావు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అరీమ్ రెడ్డి, ప్రశాంత్ వి, భవాని కాసుల నిర్మిస్తున్నారు. ఈ సినిమాలోని 'హలో అమ్మాయి..' అనే తొలి గీతాన్ని ఆదివారం విడుదల చేశారు. సంజీవ్ స్వరపరచిన ఈ పాటకు కిట్టు విస్సాప్రగడ సాహిత్యాన్ని అందించారు. సిద్‌శ్రీరామ్ ఆలపించారు. అందమైన ప్రేమ భావాలకు అద్దం పడుతూ ఈ పాట సాగింది. నాయకానాయికల మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంది. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నామని, ఆద్యంతం చక్కటి వినోదంతో ప్రేక్షకుల్ని మెప్పిస్తుందని, ఈ నెల 23న చిత్రాన్ని విడుదల చేస్తున్నామని నిర్మాతలు తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: సిద్ధార్థ్ స్వయంభు, సంగీతం: సంజీవ్ టీ, సంభాషణలు: రాధామోహన్ గుంటి, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: తిరుపతి రావు.



## అలా చేయడం కరెక్ట్ కాదు

సినిమా సెట్స్ నుంచి లీకైన ఫొటోలను షేర్ చేయడం మంచి పద్ధతి కాదని, అలా చేయడం వల్ల సినిమాపై ఆసక్తి తగ్గిపోతుందని చెప్పింది అగ్ర కథానాయిక రష్మిక మందన్న. ప్రస్తుతం ఈ భామ 'పుష్ప 2'లో అల్లు అర్జున్ సరసన నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ సినిమా షూటింగ్ నుంచి హీరో అల్లు అర్జున్‌కు సంబంధించిన స్టిల్ ఒకటి బయటికొచ్చింది. ఈ విషయంపై రష్మిక అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఆమె మాట్లాడుతూ 'సినిమా కోసం కొన్ని వందల మంది కష్టపడి పనిచేస్తారు. లీకైన ఫొటోలను సోషల్‌మీడియాలో షేర్ చేయడం ఏమాత్రం భావ్యం కాదు. 'పుష్ప 2'పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి. ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ అందించడానికి టీమ్ అంతా కృషి చేస్తున్నది' అని చెప్పింది. 'పుష్ప' చిత్రంలో రష్మిక మందన్న పోషించిన శ్రీవల్లి పాత్రకు మంచి గుర్తింపు లభించింది. ఆమెను పాన్ ఇండియా తారగా నిలిపింది. ఈ నేపథ్యంలో 'పుష్ప 2'లో రష్మిక పాత్ర ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది. ఆగస్ట్ 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.



## అయ్యో పాపం సారూ..

హాస్యనటుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'గోట్'. 'గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్స్' అనేది ఉప శీర్షిక. దివ్యభారతి హీరోయిన్. ఈ చిత్రానికి నరేశ్ కుప్పిలి దర్శకత్వం వహిస్తున్నారు. మహతేజ క్రియేషన్స్, జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తుండగా, చంద్రశేఖర్ మొగుళ్ల నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.
ప్రస్తుతం హైదరాబాద్‌లో కొన్ని కీలక సన్నివేశాలతోపాటు యాక్షన్ ఏపిసోడ్స్ చిత్రీకరిస్తున్నారు. ఈ సినిమా నుంచి ఓ లిరికల్ వీడియోను చిత్ర యూనిట్ ఆదివారం విడుదల చేసింద. 'అయ్యో పాపం సారూ'.. అంటూ సాగే ఈ పాటకు సాహిత్యం సురేశ్ బనిశెట్టి అందించగా, లియోన్ జేమ్స్ సంగీతం సమకూర్చారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com